# కొత్త కథ

ఇది చరిత్రలో అపూర్వమైన అపరాధ పరిశోధన. "ఓ మై డియర్ నల్లక్కా ఓహో డిటెక్టివ్ నల్లక్కా! నీకు నా హార్దిక కంగ్రాచ్యులేషన్సు! నీ కీర్తి భువన భోంతరాళాలూ వ్యాపించు గాక! ఆహా! కనీసం ఒక్క చుక్క పెట్రోలు నష్టం లేకనే, ఒక సిగరెట్టునైనా కాల్చకనే, ఒక్క ఫర్లాంగైనా నడవకనే ఏ శిథిల గృహమూ పరిశీలించకనే, కనీసం కాలు కదపకనే ఉన్న చోటనే ఉండి దొంగను కనిపెట్టావు. బ్రహ్మండస్! మార్వెలస్" అంటూ అనర్గళంగా అర్ధగంట ఉపన్యసించాడు మిస్టర్ జె. డి. ఘనే.

గుప్పెడు పుగాకుదుగ్గు నోట్లో వేసుకొని ఆకాశం తలెత్తి చూస్తూ, నోసలు చిట్లించి ఆలోచనను ప్రారంభించింది డిటెక్టివ్ నల్లక్క. అద్భుతమూ, అపూర్వమూ, అనిర్వచనీయమూనైన ఆమె అపరాధపరిశోధనలో తొలిక్షణం ప్రారంభమైంది. ఆమె అనుభవ పూరితమైన పరిశోధనకు కావలసిన సామగ్రి బహు స్వల్పం. విలువైన గోల్డ్ ఫ్లేక్ సిగరెట్లుగానీ, వేడి వేడి కాఫీ కానీ, గంటకు వందమైళ్ల వేగంతో వెళ్ళే మోటార్ సైకిల్‌గానీ, లేదా కనీసం ఒక థర్డ్ హేండ్ జీపుకారుకానీ ఆమెకు అవసరం లేదు.

డిటెక్టివ్ నల్లక్క నిరాడంబర మనిషి. అతి నిరాడంబరమైన స్త్రీ. ఆమె కాళహస్తి నేతచీర కట్టుకొన్నది. కార్వేటినగరం రవికె తొడుక్కున్నది. కానీ వెడల్పు కుంకుమ పెట్టింది. కొండంత కొప్పు పెట్టింది. ఆ కొప్పులో చేరెడు చేమంతిపూలు ముడుచుకొన్నది.

ముక్కుమీద వేలుంచి నత్తును అటూ ఇటూ కదిలిస్తూ ఎక్కడ పోయింది వుంగరం? ఎలా పోయిందా ముద్దుటుంగరం? అని దీర్ఘాలోచన ప్రారంభించింది.

ఆ వుదయం సరిగ్గా ఎనిమిది గంటలప్పుడు కొండారెడ్డిగారు తలంటుకొంటూ వసారాలోని కిటికీదగ్గర వుంచాడా వుంగరాన్ని. ఆ వుంగరాన్ని అక్కడ వుంచినపుడు చూచినవారు ఇద్దరు. తల అంటుతున్న చిక్కయ్య. నూనెగిన్నె తెచ్చిపెట్టిన మహాలక్ష్మమ్మ.

ఈ ఇద్దరిలో ఎవరో ఒకరు తీసి వుండాలి. మహాలక్ష్మమ్మ తీసివుంటే అసలు పేచీనే లేదు. ఇల్లాలు. సందేహమల్లా చిక్కయ్యమీదే.

అనుమానం ధ్రువపడడానికి సాక్ష్యాలు అవసరం లేదు. ఎంత మంచివాడికైనా కాంతా, కనకాలను చూస్తే మతి భ్రమిస్తుందని గత కాలం బుజావు చేసిన సత్యం. ఐనప్పుడు చిక్కయ్య ఎంతటి అమాయకుడైనా మరెంతటి మంచివాడైనాసరే ఉంగరం కన్పించినప్పుడు సమయానికక్కడ ఎవరూ లేనప్పుడు కాజేయడంలో ఆశ్చర్యమేముంది?

చిక్కయ్యే దొంగిలించాడు అని ఘంటాపథంగా అంటున్నాడు కొండారెడ్డి. కాదు అని చెప్పలేకపోతున్నది మహాలక్ష్మమ్మ.

దాపీ మనిషి నల్లక్కమాత్రం చిక్కయ్యను అనుమానించడంలేదు. ఆమెకు తెలుసు. ఎంత పేదతనమైనా చిక్కయ్య దొంగిలించడనీ అతనిలో నీతి నిజాయితీ వున్నదని. క్రితం ఒక్కసారి ఇలాగే అప్పులు మేపే సిద్దయ్యను అనుమానించడం జరిగింది. అలాంటిదే ఈ వ్యవహారంకూడా అనుకున్నదామె.

కొండారెడ్డి చిక్కయ్యను పిలిపించి ఎముకలు గుల్లచేయిస్తానని బెదిరించాడు. ఒకటి రెండు దెబ్బలు కూడా సాగరించాడు. పాపం చిక్కయ్య ఆపాదమస్తకం వణికిపోతూ "ఆ ఏడు కొండలవాడి సాక్షిగా నే నేమీ ఎరుగను తండ్రీ" అంటూ బోరుమన్నాడు. అప్పుడే వచ్చిన కరణంగారు మాత్రం చల్లగా అన్నాడు సమస్యను సులభంగా పరిష్కరించడానికి పోలీసులకు కబురుచేయడమే మంచిదని.

పోలీసుల మాట వినగానే చిక్కయ్య గుండెలు పగిలిపోయాయి. చివరికి భార్యాపిల్లల్ని వదిలి జైలుకు వెళ్లవలసే గడియలు వచ్చాయని అతడు నిశ్చయించుకొన్నాడు.

అనుకొన్నట్లే కరణంగారు చిన్న రిపోర్టు తయారు చేశాడు. కొండారెడ్డిగారి బంగారు ముద్దుటుంగరాన్ని చిక్కయ్య దొంగిలించాడనీ బుజావుకావడానికి ఆధారాలున్నాయనీ వెంటనే చర్య తీసుకోవాలనీ సబ్‌ఇన్‌స్పెక్టర్‌గారికి కంప్లెయింట్ పంపించారు.

కె. సభా

నల్లక్క చేటెడు నిండుగా రాగులు పోసుకొని పెద్ద చేటలో తిరుగలినుంచి దాని ముందు కూర్చున్నది. తిరుగలితోపాటూ ఆమె ఆలోచనలుకూడా తిరుగుతున్నాయి. తేరు కదులుతుంటే పూలు రాలినట్లు తిరుగలి తిరుగుతుంటే పిండి రాలుతోంది.

"నలుగురు పిల్లలు గలవాడు. రెక్కాడితేనేగాని డొక్కాడని పరిస్థితి. ఇన్ని సంవత్సరాలైనాయిగదా! ఏ ఒక్కర్నీ పల్లెత్తుమాటన్న పాపాన పోలేదు. నిండు కుండలాంటి మనిషికి ఎంత శ్రమ వచ్చింది పాపం! అయ్యో దేవుడా!" అనుకుంటూ తనలో తాను ఆలోచించుకుంటున్నది నల్లక్క.

ఆ వూరి నుండి పోలీస్‌స్టేషన్ అర మైలుకూడా లేదు. సమయానికి సబ్‌ఇన్‌స్పెక్టర్ జె. డి. ఘనే స్టేషన్‌లో వుండటంవల్లా రిపోర్టు నందుకొన్నాడు. ఓ మారు అటూ ఇటూ చూచి "ఏయ్ టు ఒన్ టు యు అండ్ టు ఒన్ ఫోర్ గెట్ రెడీ" అన్నాడు. రిపోర్టు తెచ్చిన మనిషివంక తేరిపారజూచి "నువ్వు వెళ్లవోయ్! వెనకే వస్తున్నామని చెప్పు" అన్నాడు.

మిస్టర్ జె. డి. ఘనే ఆ స్టేషన్‌కు వచ్చి ఏడాది పైచిలుకైంది. అంతవరకూ అక్కడో కేసైనా పట్టుకోలేదు. దాని కొక ప్రత్యేక కారణ ముంది. ఆ పల్లెటూళ్లో పోలీస్ స్టేషన్ ఎందుకు పెట్టారో తెలియదుగానీ ఒక ఖూనీకూడా జరగదు. పోనీ కనీసం గాయాలు తగిలేలా కొట్టుకొంటారేమో ననుకొన్నా ఒకరిమీ దొకరు చెయ్యి చేసుకోరు. దొంగతనాలు అసలే లేవు. ఉంటే గింటే చెరకుతోటలో పడి పోక్కర విరుచుకున్నాడనో, లేదా కొబ్బరి బోండాం దొంగిలించాడనో, లేక కరిబూజకాయ కోసుకున్నాడనో కేసులుంటాయి. ఆ దొంగతనాలు స్టేషన్ దాకా రావు. వచ్చినా అందులో పరిశోధనేముంది? చేతి నిండా పనేముంది? అందుకే జె. డి. ఘనే గోళ్లు గిల్లుకుంటూ కూర్చుంటాడు. మంచి మంచి డిటెక్టివ్ నవలలు చదివి పడుకొని కలలో కొత్త కొత్త అనుభవాలు పొందుతుంటాడు. ఒకనాటి రాత్రి కలను వంద ఫందికి చెప్పాడు. "ఏదో పెద్ద పెట్టె పార్సెలు వచ్చిందట. ఆ పెట్టెను విప్పితే అందులో మొసలి మార్కు ముద్ర, దానితోపాటు క్రింద ముక్కా చెవుల్లేని తల కన్పించిందట. ఆ మార్కును పరిశీలించి ఆ తలను పరిశోధించి తానో డిటెక్టివై చివరికి హంతకుణ్ణి కనిపెట్టినట్లు తన పేరు పత్రికల్లో పడ్డట్లు, తన ఫోటో తనే చూచుకొన్నట్లు."

ఇలాంటి ఆలోచనలున్న పుడుకు రక్తం పొంగే మనిషి జె. డి. ఘనే. మిస్టర్ ఘనే తాత్కాలికంగా దొరికిన ద్విచక్ర శకటాన్ని ఆరోహించి టూ ఒన్ టూ, టూ ఒన్ ఫోర్లను తన వెంట పరుగెత్తమని ఎకాయెకిని కొండారెడ్డిగారింటిముందు వచ్చి వాలాడు.

తక్షణం పెన్సిల్ అందుకొని నోట్‌బుక్ తెరచి ప్రశ్నల వర్షం ప్రారంభించాడు.

"మిస్టర్ రెడ్డిగారూ మీ పూర్తి పేరు ఏమ న్నారూ?"

"శేషారెడ్డి కొండారెడ్డి."

"మీ వయస్సు?"

"అవన్నీ ఎందుకండీ?"

"అవసరం వుందండీ."

"అరవై."

"మీ రీ వూరికి వచ్చి ఎన్నాళ్లయింది?"

"అదేం ప్రశ్నండీ—అస లీ వూరు పుట్టినప్పటి నుండీ మా తాత లిక్కడే వున్నారు. వూరు ముందో, మేం ముందో!"

"సరి సరి ఈ వూళ్లో మీ కెవరైనా విరోధు లున్నారా?"

"విరోధులా? మా కెవరున్నారు? ఎవ్వరూ లేరు?"

"మంచిదే—అసలు మనం కార్యక్రమంలోనికి దిగుదాం. మీరు ప్రొద్దున్న ఎన్ని గంటలకు లేచారు?"

"ప్రొద్దు పుట్టకముందే."

"ఐదు గంటలుంటాయా?"

"కావచ్చు."

"లేచిందే ఏం చేశారు?"

"ఏంచేస్తాం? పొలానికి వెళ్లి వచ్చాం."

"అప్పుడు మీ చేతిలో వుంగరం వుందా?"

"ఆహా!"

"మళ్లీ ఎక్కడికి వచ్చారు."

"ఇంటికే!"

"ఆ, వచ్చి?"

"వచ్చి తలంటుకోవాలని చిక్కణ్ణి రమ్మన్నాను."

"తలకంటుకోవడమంటే ఏమిటండీ?"

"అదేం ప్రశ్నండీ? మీ రెప్పుడూ తలకంటుకో లేదన్నమాట."

"అందుకే అడుగుతున్నా."

"నూనె తలకు మర్దిస్తారులెండి" అన్నాడు కరణంగారు.

"తలకంటుకొనేటప్పుడు చేతిలో వుంగరం ఎందుకు తీయవలసి వచ్చింది?"

"వాళ్లకు నూనె దిగుతుందని తీశాను."

"అసలు నూనె అంటడం తలకుగానీ చేతికి కాదుగా? అనప్పుడు నూనె చేతి వుంగరానికి ఎలా అంటుకుంటుంది."

"నూనె ఒళ్లంతా తగుల్తుంది గదండీ?"

"ఐయాం వెరీ సారీ! ఇది నమ్మదగిందిగా లేదు. మీరు మొదట చెప్పిందేమిటి? తలకంటుకోవాలన్నారు గానీ చేతి కంటుకొంటుందంటున్నారు?"

"మీ కనుమానంగా వుంటే చిక్కణ్ణే అడగండి."

సబ్ఇన్‌స్పెక్టర్ జె. డి. ఘనేగారు సిగరెట్ కేస్ తీసి సిగరెట్‌ను పెదిమల మధ్య నుంచి క్షణం ఆలో చించి "మిస్టర్ చిక్కడూ జరిగింది జరిగినట్లు చెప్పు. నీకేమీ భయమక్కరలేదు. తలకంటుకొనేటప్పుడు నూనె చేతి కెలా అంటుకొంటుంది? అసలు తలంటే వాడవ్వ పిత్త కదా? నీ చేతిలో వుంగరం తియ్యాలిగాని ఆయన చేతిలో వుంగరం ఎందుకు తీయవలసి వచ్చింది."

"చిత్తం దొరగారూ! నూనె ఒంటికంతా కూడా పట్టిస్తామండీ."

"వెరీ యు ఆర్. అలా చెప్పు. ఒళ్లుకూడా పట్టావన్నమాట. ఇప్పుడు చెప్పు. ఉంగరం తీసి ఎక్కడ పెట్టావు?"

"ఈ కిటికీలోనండీ?"

"నువ్వు చూశావా?"

"చూశానండీ!"

"ఒళ్లుపట్టాక నువ్వు ఎక్కడికెళ్లావు?"

"కొంచెం కుంకుడుకాయలిమ్మని నల్లక్క నడిగా నండీ."

"నల్లక్క ఎవరు?"

"మా ఇంటి దాసీది."

"ఆమె నిలా రమ్మనండి. నేను చూడాలి."

కరణంగారు గావుకేక పెట్టారు.

"ఒసేయ్ నల్లక్కా ఇలా వచ్చిపో?"

"వస్తా వస్తా! ఈ చేరెడు ఐపోని"

"వాటీస్ దిస్? చేరెడేమిటి చేరెడు" అన్నాడు సబ్ఇన్‌స్పెక్టర్.

"రాగులండీ."

"రాగి. ఎ కైండ్ ఆఫ్ ఫుడ్—దాన్నేం చేస్తారు? మాల్టు చేస్తారు గదూ?"

"సంగటి చేస్తారండీ?"

"సంగటి అదేమిటి?"

"అది ముద్దగా వుంటుందిలెండి."

"ఓ—ఐసీ—పాలాల్లోకి తట్టల్లో పట్టుకెడు తారు గదూ."

"అవునండి."

"దెన్—వేరీస్ దట్ నల్లక్క ఐ టు ఓన్ టు గెట్ హర్ ఎట్ వన్స్"

నల్లక్క వచ్చి అక్కడ నిలబడింది. ఆమె నడుము మీద గంప నుంచుకొన్నది. మిస్టర్ జె. డి. ఘనే ఆమెను ఎగా దిగా చూచి "హో మై గుడ్ గాడ్. షి అప్పియర్స్ జస్ట్‌లైక్ ఎ వెంచుభామ."

"ఏమిటండీ కరణంగారూ పిలిచారు?" అన్నది నల్లక్క.

"దొరగారు అడుగుతున్నారు?"

నల్లక్క సబ్ఇన్‌స్పెక్టర్ వైపు తీక్షణంగా చూచి వంటగదిలోకి వెళ్లిపోతుంటే ఇన్‌స్పెక్టరన్నారు.

"ఇదిగో అమ్మాయ్. ఈ చిక్కడికి కుంకుడు కాయలిచ్చింది నువ్వేనా?"

"అవును."

"అప్పుడతని చేతిలో ఏముంది?"

"నూనె జిడ్డు."

"అది కాదమ్మాయ్? ఉంగరం వుందాని."

"ఉంగరమా?"

"ఆ—"

"లేదు."

"ఇంకేముంది."

"ఇంకేమిలేదు."

"చెంబ్బు కడుక్కున్నాక ఎక్కడికెళ్లాడు?"

"వాళ్లింటికి."

"నేరుగా వెళ్లాడా? అటూ ఇటూ చూస్తూ వెళ్లాడా?"

"క్రింద చూచే నడిచిపోయాడండీ."

"ఐ—సీ—నువ్వు ఎన్నాళ్లనుండి వున్నావిక్కడ?"

"పుట్టినప్పటినుండీ?"

"నీ వయస్సెంత?"

"అదేంమాట బాబూ! ఇచ్చి తీసుకొనేవాళ్లలాగా"

"యు మస్ట్ ఆన్సర్ మి. ఎంత వయస్సు?"

"ఆ రచ్చమీద వేపచెట్టుకూ, రావిచెట్టుకూ పెళ్లయినప్పుడు పుట్టానటండీ. మా అవ్వ చెప్పింది."

"వాట్! వాట్! అదెప్పుడు జరిగింది?"

"పాతికేళ్లు కావచ్చులెండి!"

"ఆ పెండ్లి ఎందుకు చేశారు? అసలు మనుషు లకే పెండ్లి చేసేవాళ్లు లేకుంటే ఈ చెట్లకేమిటి పెండ్లి. ఇల్లిటరేట్స్."

"ఆ విషయం మమ్మల్నడిగితే మాకేంతెలుస్తుం దండీ. అలాగా పెళ్లిళ్లు అన్ని వూళ్లలోనూ చేస్తారు" అన్నాడు కరణంగారు.



"ఆల్ రైట్. పాలికేళ్ళు, అంటే ట్వెంటీనైన్; ఆ పువ్వు ఎన్ని గంటలకు వచ్చి పని ప్రారంభిస్తాడు?"

"రెండ్రు తెల్లవారగా పొద్దుపొడవగా ఇక్కడే వుంటాడు."

"మీకూ చిక్కనికీ బంధుత్వమా?"

"ఏందేందీ? ఈ సారి అనండి ఆ మాట?" చెల్లెమ్మ ఉరిమిచూస్తూ లోపలికి వెళ్ళిపోయింది.

"ఇన్టరెస్ట్ బ్రూట్స్—ఏం చిక్కుడూ మీకూ జుట్యాయ్ ఏంకావాలి?"

"వాళ్ళ, నేను మేము వేరు కులం దేవరా?"

"ఓహో! చిక్కుడు. నేరం మీమీద ఆరోపింపబడింది. ఏ ఇంటిని సోదా చెయ్యాలి. ఎక్కడ మీ ఇల్లు?"

"ఆ చివర వుందండీ."

"కరణంగారూ మీరూ రండి" అన్నారు సబ్‌ఇన్‌స్పెక్టర్ సాగిపోతూ. టు ఒన్ టు ఆయన హేట్ తీసుకొన్నాడు. టు ఒన్ ఫోర్ ఆయన సిగరెట్ కేసు తీసుకొన్నాడు. మిస్టర్ జె. డి. ఫునే టక టక మని నడక ప్రారంభించాడు. ఆ యున వీధిలో వెళుతుండగా ఆబాలగోపాలం వెంట కళ్ళు చేసుకొని చూశారు.

"చిక్కని కొంప కాలీ అవుతుంది."

"పాపం జైలుకు పోతాడు."

"అపరాధం వేస్తారేమో."

"ఉంగరం ఇచ్చేస్తే వదిలేస్తారు." అనే మాట అంటున్నారు.

చిక్కన్న ఇంటివద్దకు వచ్చి ఆగాడు. అదొక చిట్టి గుడిసె. వెదురుబద్దల తడికను తొలగించి సబ్‌ఇన్‌స్పెక్టర్ లోపలికి అడుగుపెట్టబోతుంటే అప్పుడే బయటనుండి వచ్చిన చెల్లెమ్మ అడ్డది.

"బాబ్బాబూ! లోపల పేరంటాలుంది. చెప్పులు తీసి లోపలికి వెళ్ళండి."

"వాట్!"

"మీ రేమి నా చెప్పండి. చెప్పులు తీయకుండా లోపలికి అడుగుపెట్టనివ్వను."

చెల్లెమ్మ కడపకడ్డంగా నిలబడింది.

"అంతేనండి. బూట్లు విప్పకుంటే లోపలికి పోనివ్వరు" అని నసిగాడు కరణంగారు.

"పోతే ఏమవుతుంది?" గర్జించాడు జె. డి. ఫునే.

ఉలిక్కిపడ్డాడు కరణంగారు. అదిరిపోయాడు చిక్కుడు.

చెల్లెమ్మ అన్నదిగదా!

"దొరగారూ, ఈ గొంతులో వూపిరి వుండేదాకా చెప్పులేసుకొని లోపలికి పోలేరయ్యా! ఇది కటారి వెంగని కూతురు. ఏం గట్టి కేస్తారా? అంటూ ఎటువంటి, మంచి చెడ్డా లేకుండా ఇంట్లో కొస్తే పేరంటాలు మండిపోతుంది" అంటూ ప్రారంభించింది.

"ఓకే" అంటూ కళ్ళజోడు తీసి చేతి రుమాలుతో తుడిచి దానిని జేబిలో పెట్టుకుని బూట్లు విప్పాడు సబ్‌ఇన్‌స్పెక్టర్.

మిస్టర్ ఫునే అద్భుత పరిశోధన ప్రారంభమైంది. మూడు దొంతులూ క్రిందకు దింపారు. ఒక దొంతి నిండుకూ చింతగింజలున్నాయి. రెండో దొంతి నిండుగా ఎరిపిట్టూ సీతాఫలాలూ వున్నాయి. మూడో దొంతిలో గంపెడు వెంట్రుకలు, పాత క్షవరపు కత్తులు, చినిగిపోయిన బడుసం కన్పించింది.

అటుకమీద ఒక సింగీతం. రెండు కోడాలు. ఒక కొయ్యపెట్టె నిండుకూ చిట్టి కోళ్ళ వల కన్పించాయి. జె. డి. ఫునే సిగరెట్టు వెలిగించి గట్టిగా దమ్ములాగి కాగితం ప్రక్కనున్న గోడ గూటిలో పెట్టాడు. ముసుమని అంటుకపోయింది చిటికెన వ్రేలు. వ్రేలు పెట్టెలాగి పక్కతో కొరికి "తేలు, తేలు" అంటూ పొలికేక పెట్టాడు. ఆ గూటిలో నుండి తేలును బయటికి తీసేదెట్లా? చిక్కుడు పరుగెత్తుకొంటూ వచ్చి ఒక పాత చేరికను లోపలికి దోపి బయటకి లాగాడు. ఒకటి గాదు రెండు తేళ్ళు. పాలిడేసి ఎప్పుడు ఆ ఫ్యాష్రెరాల చూపించే మిస్టర్ ఫునే తేలకళ్ళు వేశాడు.

పరిశోధన ఆగిపోయింది. పరిచర్య ప్రారంభమైంది. టు ఒన్ టు, టు ఒన్ ఫోర్ ఇద్దరూ చెరో చిటుక్కర తీసుకొని నూరడం ఆరంభించారు. కరణంగారు తేలుమందుపోసే జగ్గయ్యకోసం పరుగు తీశాడు. చిక్కుడు గడగడలాడిపోతున్నాడు. చెల్లెమ్మ ఆ ఆయాసంలో పడిపోయింది.

పది నిమిషాలకల్లా జగ్గయ్య పరుగెత్తుకొంటూ వచ్చాడు. అతని చేతిలో ఏదో పచ్చి ఆకు వుంది.

"ఎక్కడ కుట్టిందండీ?" అడిగాడు జగ్గయ్య.

భగ్గు భగ్గున మండిపోతున్న కుడిచేతి చిటికెన వ్రేలిని చూపెట్టాడు మిస్టర్ జె. డి. ఫునే.

జగ్గయ్య ఏదో గొణుకుతూ తన కుడిచేతి చిటికెన వ్రేలిమీద ఆకుపసరు పిండుకొన్నాడు.

సబ్‌ఇన్‌స్పెక్టర్ ఆశ్చర్యచకితుడై "హౌ వెరీ ఫూలిష్ ఉన్నావయ్యా! నన్ను కుట్టిందీ. నీవు మందు వేసుకుంటున్నావ్" అని కేక పెట్టాడు.

"అంతేనండి. మనకు ఏ అవయవంమీద ఏ భాగంలో కుట్టిందో ఆ భాగంలో తన అవయవం మీద మందు పోసుకొంటే ఆ నొప్పి తగ్గిపోతుంది." అన్నాడు కరణంగారు విశదీకరించి.

"భేష్. ఏమారు! వట్టి బ్రూట్స్" అంటూ పైకి లేచాడు మిస్టర్ ఫునే.

అతని నిరసనకు లోలోపల మండిపడ్డాడు జగ్గయ్య. తేలుకాటుకు వైద్యం చేయడంలో తనకు ఏడేళ్ళ అనుభవముంది. నోటికీ చేతికీ తాళంవేస్తూ వచ్చినవాళ్ళు గలగలా నవ్వుతూ వెళ్ళారు. ఈయన నేమో నమ్మడు. ఉహూ—ఈ దొరలంతా ఇంతేలే" అనుకుంటూ వెళ్ళిపోయాడు జగ్గయ్య.

సబ్‌ఇన్‌స్పెక్టర్‌గారు చిటికెన వ్రేలిని వత్తిపట్టుకొంటూ కొండారెడ్డిగారింటికి వెళ్ళారు. ఆయన అడుగులో అడుగులు వేసుకొంటూ పోలీసులుకూడా వెళ్ళారు.

"మిస్టర్ కొండారెడ్డిగారూ చిక్కన్ని అరెస్టు చేస్తున్నాను. అనుమానం ధ్రువపడింది కానీ ఆధారాలు సరిగ్గా లేవు. బుజువు చేసుకోండి" అన్నాడు సబ్‌ఇన్‌స్పెక్టర్.

"అదెంతపనండీ. కావలసినంత మంది సాక్షులున్నారుగా" అన్నాడు కొండారెడ్డిగారు మీసం మెలి వేస్తూ.

(మిగత 59 వ పేజీలో)


# పూవు మీ అదృష్టము చెప్పగలదు



నీ భవిష్యత్తులో ఏమి జరగబోవునదిన్నీ, నీ సరియైన చర్య గురించిన్నీ నీవు తెలుసుకొన గోరినట్లయితే ఒక పోస్టుకార్డు పైని నీ కిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, నీవు వ్రాయు తేదీ, వేళ వివరములున్నూ, నీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపుము.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, నీవు కార్డు వ్రాసిన తేదీ లగాయితు 12 మాసములలోను నీయొక్క అదృష్టము, లాభ నష్టములు, జీవిత మార్గము, ఏ వ్యవహారములో నీకు జయముకలుగును, నీ ఉద్యోగం విషయంలో మంచి చెడ్డలు, మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశ గమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీ సుఖము, సంతానము, విధి విశేషములు, లాటరీ, అకస్మా ద్ద్రవ్యలాభం మొదలగువానిని గురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1—4—0 లకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి. పి. చార్జీలు ప్రత్యేకం) వివరములు మా వూచీపైని పంపబడును. మేము పంపిన ఫోర్కాస్టు నీకు తృప్తిగా నుండనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

:- **Shree Swami SATYANARAIN, Raj Jyotishi, (APW) PHAGWARA, (Pb.)**

(21 వ పేజీ తరువాయి)

వుంది. ఈ వయస్సులో ఉంటుంటివాళ్ళ వెళ్ళిపోతానంటూంది! ... ఎమయిన.

"మధ్యాహ్నం ఆఫీసుకి వెళ్ళి కనుక్కున్నానత్తా. మరో వారం రోజుల్లో రావలసిన డబ్బులో సగానికి పైగా వచ్చేస్తుందన్నారు" అన్నాడు ఏదో సంభాషణ మొదలుపెట్టాలని ...

మరో వారం రోజుల్లో రావలసిన డబ్బులో సగానికి పైగా వచ్చేస్తుందన్నారు" అన్నాడు ఏదో సంభాషణ మొదలుపెట్టాలని చెప్పి.

"ఏదో బాబూ! ఆ డబ్బులో వచ్చిన వెంటనే మేం ఊరు వెళ్ళిపోదామనుకుంటున్నాం" అంది ఆయాసంతో. వెంటవెంటనే చిన్న దగ్గు తెర కూడా వచ్చిందామెకి. తన అభిప్రాయం చెప్పటానికి సమయం చిక్కిందని అనుకున్నాడు చంద్రం.

"ఇక్కణ్ణించి మీరు ఎందుకు వెళ్ళిపోవాలత్తా? ఆ అప్పుడు ... ఎలాగా మీకు స్వంత సోదరుడు కాదాయె. ఒకటికీ మీకు ఏన్నాళ్ళయ్యో సంబంధం తెగిపోయింది. మీరు వెళ్తే ఆదరం తప్పక ఆదరిస్తారన్న ... కూడా లేదు. ఆ తర్వాత పరిస్థితి ఎలా వుంటుందో చెప్పలేము. అందుకని ఇక్కడే వుండటం మంచిదత్తా!"

"ఏమిటో నాయనా, నువ్విట్లా అంటావు! ఇన్నాళ్ళు మమ్మల్ని ఆదరించింది చాలదూ? ఇంకా ఏన్నాళ్ళు నీప్పు బాధ పెట్టడం? ఆ వచ్చే డబ్బేదో వస్తే అమ్మాయి పెళ్ళి ఎలాగో అయిందనిపించేసి తమిమ్మా డబ్బుతో చిన్న వ్యాపారం ఏదేనా పెట్టుకోవాలని సంకల్పం వుంది. ఆ సంకల్పం, వున్నవూ రీ ప్రాణ్ణీ సాగదు గనుకనే అక్కడికి వెళ్ళిపోతాననటం. ఇంతకాలమూ నువ్వు మా కుటుంబానికి చేసిన సహాయం ఎన్నటికీ మరిచిపోం బాబూ!" అంటూ పొంగి వస్తున్న దుఃఖాన్ని ఆపుకోలేక కన్నీరు తుడుచుకుంది. అప్రయత్నంగా ఆమెకి భర్త జ్ఞప్తికి వచ్చేసరికి కన్నీరు మరింత వుధృతమయ్యింది.

"నువ్వు మరోలా అనుకోపోతే నాకోమాట చెప్పాలని వుందత్తయ్యా! నేను మీకు పరాయివాణ్ణి కాదు. ఒకప్పుడే మీ శ్రేయస్సుకోరే చెబుతున్నాననుకోండి. ఎక్కడైనా దుకాణం పెట్టుకుని బ్రతకడమన్నది మనలాంటివారికి వుచితమైనది కాదు. మామయ్య తాలూకు డబ్బు ఎలాగా అయిదువేలువరకూ రావచ్చు. ఆ డబ్బుని యథాతథంగా బ్యాంక్‌లో వేసేస్తే, దాని మీదొంగా వచ్చే వడ్డీ తో మీరు ఎలాగో కాలం గడిపేయవచ్చు — బాగా ఆలోచించండి" అన్నాడు చంద్రం. సరళకి సలహా ఎంతగానో నచ్చింది. తన ఆమోదాన్ని తెలియజేయ్యాలనుకుందిగాని, వాళ్ళమ్మ ఏమంటుందోనని మౌనం వహించింది.

జానకమ్మ ఆలోచనా తరంగాల్లో మునిగితేల్తూ వుంది. చంద్రం చెప్పింది ఒకవిధంగా సమంజసంగానే తోచింది. ఒకవేళ ... వెళ్ళినా, అక్కడ అన్నయ్య తనని, తన పిల్లల్నీ ఆదరించకపోతే, ఎక్కడికీ పోతారు? అక్కడ తమకి తెలిసిన వాళ్ళు ఎవరున్నారు? ఎవరూ లేరు — తల దాచుకుందుకయినా ఆశ్రయం లేదు — ఏ సంచలనో పడివుండాలి. చంద్రం అన్నట్టు స్వంత సోదరుడు కాదాయె. ఏమో, ఆదరిస్తాడన్న గట్టి నమ్మకం ఏది? వూహూ! అదేమీ బావులేదు. తను ఆలోచన లేకుండా తొందరపడింది. వచ్చిన డబ్బంతా బ్యాంకులో వేసినంతవరకూ బాగానే వుంది. వచ్చే వడ్డీతో తమ రోజులు గడుస్తాయి. కాని, మరి సరళ పెళ్ళి? ఏన్నాళ్ళని ఇంకా ఎదిగిన పిల్లను ఇంట్లో పెట్టుకోటం? అది సరాయి ఇల్లాయె—లోకులేమనుకుంటుందో!—ఇలా ఆలోచించేదేగాని, తన భర్త ఆకస్మాత్తు చావుకి లోకం అనుకునే మాటలే కారణం—వూహించే అసత్యాలే కారణం—అని ఆమెకి తెలీదు. ఆమెకే కాదు—గురుమూర్తి అనుభవించిన మనోవేదన, అతనిలో జరిగిన అంతర్మథనలు ఎవ్వరికీ తెలీవు. అతనూ ప్రమాదానికి ఎందువల్ల గురయ్యాడో ఎవ్వరికీ తెలీదు. ప్రమాదవశాత్తూ కారు కింద పడ్డాడనే అంతా అనుకున్నారు—జానకమ్మకి మాత్రం ఏం తెలుసు నిజం?

"నువ్వు చెప్పిందీ బాగానే వుంది నాయనా! మరి అమ్మాయి పెళ్ళి చేసెయ్యాలని వుంది. అసలు ఈ విషయంలోనే ఆయన మతి సగం చలించి వుండాలి" అందామె అర్ధాంగీకారాన్ని వెల్లడిస్తూ.

"హమ్మయ్యా!" అనుకున్నాడు చంద్రం. శీల సరళ కూడా అలాగే అనుకుని వుండాలి. ముఖ్యంగా సరళకి మాత్రం ఆ ఇంటినుండి కదలటం ఇష్టం లేదు. శీలకీ వాళ్ళు తనని ఒంటరిగాచేసి వెళ్ళిపోవటం మనస్కరించలేదు.


"అలాగేలే అత్తయ్యా! తరువాత ఆలోచిద్దాం—నాకిప్పుడు కావల్సిందంతా మీరు ఇక్కడ వుండిపోవటమే!" అంటూ గబగబా నాలుగు ముద్దలు తినేసి లేచిపోయాడు చంద్రం.

సరళ, శీల ఒకరి మొహం ఒకరు చూసుకుని చిరునవ్వు లొలకబోసుకున్నారు.

"మన చేతిలో ఏమీ లేదు. మనం అనుకున్నదొకటవుతే జరిగింది మరొకటవుతోంది—ఆ సూత్రధారుడే నాటకమంతా ఆడిస్తూ వుంటాడు—ఎలా జరగాలో అలా జరుగుతుంది—" తనలో తనే అనుకుని అక్కణ్ణించి లేచి ఇంట్లోపలికి పోయింది జానకమ్మ.

శీల, సరళ తమ భోజనాలకోసం లేచారు.

(సశేషం)



# కొత్త కథ

(30 వ పేజీ తరువాయి)

"సడన్గోయేస్ స్నేషన్క" పిడుగులా విరుచుకు పడ్డాడు మిస్టర్ జె. డి. ఘనే.

"ఎందుకూ?" ఉరుములా విన్పించింది వంట గదిలోనుండి ఈ శబ్దం.

"ఓ—నల్లక్కా! ఏమిటే కథ" అన్నారు కరణం గారు విస్తుపోతూ.

"చిక్కన్న దొంగిలించలేదు వుంగరాన్ని."

"ఐతే ఇంకెవరు దొంగిలించారు" కర్కశంగా అన్నాడు కొండారెడ్డి.

"ఎవరూ దొంగిలించలేదు."

"ఆ—అది నిద్దర్లో వుందేమిటీ?" వ్యంగ్యంగా ప్రశ్నించాడు సబ్ఇన్‌స్పెక్టర్.

నల్లక్క కడపలో నిలబడి అన్నది. "నాకొక అనుమానం వుంది. మీరందరూ ఇక్కడే కూర్చోండి. పావు గంటలో ఏ విషయమూ చెప్తాను" అన్నది నల్లక్క.

కొండారెడ్డి ముక్కుమీద వేలుంచుకొన్నాడు. ఏదో రహస్యం వుందనుకొన్నాడు సబ్ఇన్‌స్పెక్టర్ చిటికెనవ్రేలిని చప్పరిస్తూ కుర్చీలో కూలబడి "మీకు సహాయంగా పోలీసులు కావాలా?" అన్నాడు.

నల్లక్క ఆ మాటను వినిపించుకోకనే ఇంటికీ వాకిటకూ నాలుగుమార్లు తిరిగింది. ఆమె ఎవరిని వెతుకుతున్నదో ఒక్కరికీ అర్థం కాలేదు. కానీ ఏదో కృతనిశ్చయంతో వున్నట్టుంది.

"ఏమిటీ ఈ వూళ్ళో నల్లక్కగూడా పెద్ద డిటెక్టివ్ అయిపోతున్నట్టుందే" అన్నాడు మిస్టర్ ఘనే నవ్వుతూ.

"డిటెక్టివ్ అంటే ఏమిటండీ" అమాయకంగా ప్రశ్నించాడో రైతు.

"అదొక బిరుదులే" అన్నారు కరణంగారు.

"కాదు డిగ్రీ" అన్నాడో యువకుడు.

నల్లక్క గబగబా లోపలికి వెళ్ళి రెప్పపాటులో ఏదో పట్టుకుని మళ్ళీ బయటకు వచ్చింది. అందరూ చూస్తుండగానే పెరటిలోకి వెళ్ళింది. ఉబ్బ ఒక్ టూ వుండబట్టలేక ఆమె వెంబడే వెళ్ళాడు. ఆమె "బో బో బో" మంటూ మళ్ళీ లోపలికి వచ్చింది.

"వాట్ఈస్ ది మీనింగ్ ఆఫ్ బో బో—అదేనా ఇదేనా మంత్రం?" అన్నాడు మిస్టర్ ఘనే.

"కాదండీ—కోడిని పిలుస్తోంది" అన్నాడు కరణం గారు.

"అయాం వెరీ సారీ. నేను వెళుతున్నా" అంటూ లేచాడు సబ్ఇన్‌స్పెక్టర్.

కొండారెడ్డిగారికి ఆశ్చర్యం వేసింది. కోడిని

కోడిని కోసి వండిపెట్టి ఏదో తారుమారు చేయా అనుకొన్నది నల్లక్క అనుకొన్నాడు.

“కింద చెప్పు ఏడికి పోయావూ?” అంటూ గద్దించాడు.

“ఉండండిఅయ్యగారూ! ఐదు నిమిషాల్లో ఉంగరం విషయం తేల్చేస్తాను.” అంటూ కొక్కొరిస్తూ దగ్గ రికి వచ్చిన కోడిపుంజును పట్టుకొన్నది నల్లక్క.

కోడిపుంజు మెడక్రింద వున్న తొండను పిసికి “ఉంది....ఉంది” అంటూ ఇక్కెగిరిపోయేలా అరిచింది నల్లక్క. సబ్ ఇన్స్‌పెక్టర్ స్తబ్ధుడై రెండు మూడు క్షణాలు తేరుకొని “ఎక్కడుంది?” అంటూ దగ్గ రకు వచ్చాడు.

“ఇదో పట్టిచూడండి. వేలికి తగులుతుందంటూ కోడిని అందివ్వబోతే మిస్టర్ ఘనే “షూడవోయ్ ఏమిటే నాన్సెన్స్!” అంటూ టూ ఒన్ టూ వంక చూచాడు. అతడు కోడిపుంజు నందుకొని తొండను తడిమి చూచి “ఉంది కొండి” అన్నాడు.

మిస్టర్ ఘనే నవ్వుతూ కుర్చీలో వెనుకకువాలి పై కప్పుకు చూస్తూ—

“మిస్టర్ రెడ్డిగారూ! మీరు చెప్పండి. ఆ కోడి గొంతుతో ఉంగరం ఉందా?” అన్నాడు.

కొండారెడ్డిగారు కోడి నందుకొని తొండంపట్టి తడిమి “అరే ఉందే” అంటూ కసుక్కున నవ్వాడు.

“వండర్! వండర్! మార్వెలస్. మై డియర్ నల్లక్కా, డిటెక్టివ్ నల్లక్కా! ఏదీ ఉంగరాన్ని చూపిస్తావూ?” అంటూ పైకి లేచి అన్నాడు మిస్టర్ ఘనే.

చిటికెలో కోడిని ఖూనీ చేసింది నల్లక్క—గొంతు క్రింది తొండను బయటికి తీసి బాకుతో రెండు బద్దలు చేసింది. అద్భుతం! అపూర్వం! అమోఘం! ఆశ్చర్యం! ఎగిరి గంతేశాడు సబ్ ఇన్స్‌పెక్టర్ మిస్టర్ జె. డి. ఘనే. “ఓహోహో! వాట్ ఎ ట్రిమెండస్ ఇన్వెస్టిగేషన్! సస్పెన్స్! సస్పెన్స్! ఎవ్విరి మూవ్‌మెంట్ విత్ సస్పెన్స్...ఓ డిటెక్టివ్ నల్లక్కా! నీ సాటి రాగల డిటెక్టివ్‌లు ఈ జగత్తులో లేరు. కేవలం ఒక కోడిని ఖూనీచేసినా అది తప్పుకాదు. చట్టం అనుమతిస్తుంది. నీ అద్భుత పరిశోధనా శక్తి ఎవరి కుంది? నీ అఖండ మేధా సంపన్నత ఏ డిటెక్టివ్‌కు ఉండి ఏడ్చింది? ఆహా! కనీసం ఒక్క చుక్క స్ప్రిటోలు నస్యం లేకనే, ఒక సిగరెట్టునైనా కాల్చ కనే, ఒక్క ఫర్లాంగైనా నడవకనే, ఏ శిథిల గృహమూ పరిశీలించకనే, కనీసం కాలు కదపకనే ఉన్న చోటనే ఉండి దొంగను కనిపెట్టావు. ట్రిమెండస్........ ట్రిమెండస్! నీ పరిశోధన చరిత్రలోనే అపూర్వం. ఈ ఒక్క ఇన్సిడెంటు చాలు, నీ ఖ్యాతి ఖండ ఖండాలు వ్యాపించడానికి.

“ఓ మై డియర్ నల్లక్కా, ఓహో డిటెక్టివ్ నల్లక్కా నీకు నా హార్టీ కంగ్రాచ్యులేషన్స్. నీ కీర్తి భూనభోంతరాళాలు వ్యాపించుగాక!

“ఎలా తెలుసుకున్నావ్? ఏ విధంగా వూహించావ్!” అరగంట అనర్గళంగా ఉపన్యసించాడు మిస్టర్ జె. డి. ఘనే. నల్లక్క అలాగే స్తబ్ధురాలై నిలబడిపోయింది. ఉపన్యాసం ముగిశాక “అదేం మాటలు అయ్యగారూ! ఒకటీ అర్థంకావు” అంటూ గుప్పెడు పొగాకు దుగ్గు తీసి బుక్కిట కెక్కించింది.

మిస్టర్ ఘనే మరొక సిగరెట్టు ముట్టించి “మిస్టర్ చిక్కడూ ఐయాం వెరీ సారీ ఎక్స్‌క్యూజమి” ఇంక వెళ్లవచ్చు” అన్నాడు.

కొండారెడ్డిగారు ముద్దుటుంగరాన్ని వ్రేలికి తగిలించుకున్నాడు. మిస్టర్ ఘనే సెలవు తీసుకొని తన ద్విచక్ర శకటాన్ని అధిరోహించాడు. డిటెక్టివ్ నల్లక్క సబ్‌ఇన్స్‌పెక్టర్ అమాయకత్వానికి మెల్లగా నవ్వుతూ వంటగదిలోకి వెళ్లిపోయింది. ★

# ప్రేమ లేఖలు

(5 వ పేజీ తరువాయి)

కాని చంద్రకాంత్ అడ్రస్ తెలియజెయ్యలేదు. బహుశా మూడో వుత్తరంలో తెలియజేస్తాడేమో అను కున్నాను. ఈ వుత్తరాన్ని ఎక్కడేనా దాచడం ప్రమాద కరమని గుర్తించి, చింపివేయా లనుకున్నాను. కాని చింప బుద్ధి కాలేదు. దాన్ని జాగ్రత్తగా నా పెట్టెలో దాచి తాళం వేశాను.

మరునాడు ఆదివారం. ఆ రోజు పోస్టుమన్ రాలేదు. మనస్సు కొంచెం సంతోషించింది. కాని ఇంట్లో నా పెళ్ళి విషయం గురించి విపరీతంగా చర్చలు జరుగు తున్నాయి. నన్ను చదువు మానిపించడానికి మా నాన్న గారు ఒప్పుకున్నారు. సంబంధాలు ఒకదానిమీద ఒకటి చూస్తున్నారు. ఆఖరికి నన్ను మా మేనత్తకొడుక్కి ఇవ్వడానికి నిశ్చయించుకున్నారు. అబ్బాయి స్కూల్ ఫైనల్ ఫెయిలయ్యాడట. చదువుకంటె ముఖ్యంగా అత నికి మంచి ఆస్తి వుంది. అతను వచ్చి నన్ను చూసి వెళ్ళాడు. మొదట్లో నాన్నకి ఆ సంబంధం అంటే ఇష్టం లేదు. కాని చివరికి ఒప్పుకోవలసివచ్చింది.

నెల తిరిగేలోగా పెళ్ళి చేయడానికి నిశ్చయమైంది. దసరా సెలవులు ముగిశాయి. ఆ రోజు అమ్మ ఎంత వద్దన్నా తెగించి కాలేజీకి వెళ్ళాను. మునుపటి ఉత్సాహం నాలో లేదు. ఇష్టం లేని పెళ్ళితోనూ, మనోబాధతోనూ నీరసించిపోయాను.

నా పెళ్ళి విషయం నా కంటె ముందే కాలేజీలోని వాళ్ళందరికీ తెలిసిపోయింది. చదువు సంధ్యా లేని మేనత్త కొడుక్కి బలియైపోతున్న నన్ను చూసి అందరూ లోలోపల విచారించేవారు. నా స్నేహితురాళ్ళు పెళ్ళికొడుకుని గురించి ఏవో ప్రశ్నలు అడిగేవారు. నేను మౌనంగా వుండిపోయేదాన్ని. క్లాసులో వున్నా నన్నమాటే గాని నా మనస్సంతా నా భావి జీవితాన్ని గురించే బాధ పడుతోంది.

సాయంకాలం ఇంటికి వెళ్తూ కమలని తన కెమిస్ట్రీ నోట్‌బుక్ అడిగాను. తను పూర్తిగా నోట్సు రాసుకోలేదట. అందువల్ల తనవద్ద నున్న చంద్రావతి నోటుబుక్ నా కిచ్చింది.

అది తీసుకుని నేను తిన్నగా ఇంటికి వెళ్ళిపోయాను.

సాయంకాలం టిఫిన్ తీసుకుని టేబులు ముందు కూర్చున్నాను నోట్సు వ్రాసుకుందామని. చంద్రావతి పుస్తకం తెరిచాను. చంద్రావతి దస్తూరీ చూస్తూంటె నా కేదో జ్ఞాపక మొచ్చింది. చటుక్కున నా పెట్టె వద్దకు పరుగెత్తాను. ఆ రెండో వుత్తరం బైటకు లాగాను. ఆ పుస్తకంలోవున్న అక్షరాలతో పోల్చి చూశాను. ఆశ్చర్యపోతూ నిలబడ్డాను. ఒక మూల నుంచి కోపం, మరో మూలనుంచి ఆనందం పొంగు కొచ్చాయి. వుత్తరం, నోట్‌బుక్ పట్టుకుని సమీ పంలోవున్న చంద్రావతి ఇంటివైపు పరుగెత్తాను.

“ఎక్కడికే అలా పరుగెత్తుతున్నావ్?” అంటూ మా అమ్మ ఎదురయింది. నేను వినిపించుకోలేదు. చంద్రావతి ముందు వాటిని పడేశాను. ఆమె ఆశ్చర్యాన్ని నటిస్తూ నా వేపు చూసింది.

“అయితే కనిపెట్టేశా వన్నమాట!” అంది నవ్వుతూ. ఇదెంత నాలాటి తెలివైన దానికి అన్నట్టు ఆమెవైపు చూశాను.

“పిల్లికి చెలగాటం, ఎలక్కి ప్రాణ సంకటం అం టారు. ఈ పిచ్చి ఉత్తరాలు రాసి దసరా సెలవుల్లో నాకు శాంతిలేకుండా చేశావ్! నేను ఎంత బాధ పడ్డానో ఆ భగవంతుడికే తెలుసు” అన్నాను కొంచెం కోపం తెచ్చుకుంటూ.

“మరి, నువ్వు మమ్మల్ని ఏడిపించినప్పుడో!” అంది కసి తీర్చుకుంటున్నట్టు.

“నీ పగ తీరిందిగా! నాతో వచ్చి నువ్వు చేసిన ఘన కార్యాన్ని గురించి మా వాళ్ళతో చెప్పు” అన్నాను.

అలాగే అంది. ఇద్దరం మా ఇంటివైపు వెళ్ళి పోయాం. ★

## కదలని అత్త

ఒక ఆసామీతో మిత్రు డిలా అన్నాడు:

“ఈ గోడ గడియారం పెద్ద తాతయ్య గడియారంలా వుందే!”

“మేము మాత్రం అత్తయ్య గడియారమనే పిలుస్తాం. ఎందు కంటారా? అది యేళ్ళ తరబడిని యిక్కడే వుంది. పోదు.”